దేశానికి దిక్సూచి సీఎం జగన్

విశాలాంధ్ర - మండపేట : అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశానికి దిక్సూచి అని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కేశవరంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇరువురు నాయకుల ఆధ్వర్యంలో విడివిడిగా వేడుకలు జరిగాయి. కేక్ కటింగ్స్ చేసి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు అందు కుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మళ్లీ సీఎంగా గెలిపించుకోవడానికి ప్రజలంతా ఆశగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న నాయకుడు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులని అన్నారు. జగన్ ఆశయాలు అమలు చేస్తూ నియోజక వర్గ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. కార్యక్రమంలో కేశవరం గ్రామం కమిటీ అధ్యక్షులు ఉండమట్ల తాతాజీ, మండల ఆర్బీకే చైర్మన్ అన్నదేవుల చంద్రరావు, సొసైటీ చైర్మన్ ముక్కపాటి శ్రీను, ఎంపీటీసీ అన్నదేవుల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - మండపేట : బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వెన్నంటి వుండే ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ కుడుపూడి భవాని రాంబాబు పేర్కొన్నారు. సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం మండలంలోని ఏడిద సావరంలో భవానీ రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, వల్లూరి రామకృష్ణ, వైసీపీ గ్రామ అధ్యక్షుడు పలివెల సుధాకర్ హాజరై కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం వృద్దులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ భవానీ రాంబాబు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తూ ఆయన ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా అండగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో సావరం కుడుపూడి దుర్గాప్రసాద్, గుబ్బల హర్షవర్దన్, లొట్ల కుమారస్వామి, గుత్తుల దుర్గాప్రసాద్, గుత్తుల శ్రీను, వాసంశెట్టి వీరదుర్గా ప్రసాద్, సీహెచ్ రాజు, కే దుర్గా ప్రసాద్, చింతాకుల సురేంద్ర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అసిస్టెంట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓటు హక్కు వినియోగంపై ఈవీఎం వివి ప్యాడ్ ద్వారా ఓటు సద్వినియోగంపై అవగాహన సదస్సు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ నాయకుల తలరాతలను మార్చేది ఓటు మాత్రమేనని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే నిజాయితీపరులైన నాయకులను ఎన్నుకోవడంలో యువత బాధ్యతా యుతమైన పాత్ర పోషించి సమాజాన్ని చైతన్య పరచాలని కోరారు. ప్రలోభాలకు యువత గురికాకుండా వాటిని అడ్డుకోవాలని సూచించారు. అనంతరం ఈవీఎంల వినియోగంపై మాక్ పోలింగ్ విద్యార్థులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి ఎస్. కృష్ణ, ఉపాధ్యాయులు, వీఆర్వోలు విద్యార్థులు పాల్గొన్నారు.

సంజయ్‌నగర్‌లో వైసీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక సంజయ్ నగర్‌లో వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం ప్రారంభించారు. ప్రజల సమస్య లను తెలుసుకొనుటకు, కార్యకర్త లను, నాయకు లను సమన్వయం చేసుకొనుటకు నాలుగో డివిజన్ నుండి 13వ డివిజన్ వరకు ఒక క్లస్టర్‌గా ఏర్పరిచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్ర రెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వంద రోజుల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువయ్యే విధంగా మసులుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు నల్లబెల్లి సుజాత, కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ, దీప్తి, డప్పు వాయిద్యాలుతో చేస్తున్న నృత్యం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో వైసీపీ సిటీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న సాగర్, డివిజన్ ఇన్‌చార్జి జితేంద్ర సింగ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - జగ్గంపేట : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేర్వేరుగా నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు తొలుత కాకినాడ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి కేక్ కట్ చేసి సీఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు సుఖంగా జీవించాలని చంటి బాబు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపిపి తోట రవి, కాండ్రెగుల, రాజపూడి, సర్పంచ్‌లు బోదిరెడ్డి చక్రరావు, బుసాల విష్ణుమూర్తి, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా తదితరులు పాల్గొన్నారు. వైసిపి రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ తన అనుచరులతో కలిసి ఆయన ఇంటి వద్ద, పలు చోట్ల పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. భవిత స్కూల్లో చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. వైసిపి నేత, మాజీ మంత్రి తోట నరసింహం అనుచరులు పంచాయితీ రాజ్ అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయన తనయుడు రాంజీ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అత్తులూరి సాయిబాబు, ఎస్ఏ గఫూర్, రామకుర్తి జగాలు తదితరులు పాల్గొన్నారు.

పదోరోజు అంగన్వాడీల సమ్మెలో బిక్షాటన

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండల కేంద్రం ఉండ్రాజవరం తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె గురువారం పదవ రోజుకు చేరుకుంది. పెరవలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు జువ్వల రాంబాబు సంఘీభావం తెలిపిన ఈ కార్యక్రమంలో కార్మికుల సమ్మె ప్రారంభించి, పదవ రోజుకు గుర్తుగా 10 ఆకారంలో ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి, అంగన్వాడీ కార్మికుల న్యాయపరమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం సెక్టార్ లీడర్ ఎస్.రంగనాయకమ్మ, పెరవలి ప్రాజెక్టు ప్రెసిడెంట్ కే లక్ష్మి కుమారి, ఎం. జానకి, కెఎస్ ఎస్ ప్రసన్నకుమారి, సిహెచ్ జ్యోతి, ఎమ్‌వి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ యాజమాన్యపు హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - రాజోలు : ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్యపు హక్కు చట్టాన్ని రద్దు చేయాలని గురువారం రాజోలు బార్ అసోసియేషన్ సభ్యులు రాజోలు కోర్టు భవనముల సము దాయం నుండి మామిడికుదురు మండల తహశీల్దార్ కార్యాలయం వరకు మోటార్స్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మామిడికుదురు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న వారు లేదా దురాశకు పోయి ఎదుటి వాళ్ళ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎడల యాజమాన్యపు హక్కు రెవిన్యూ అధికారులకు బదలాయించి ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే భూ యాజమాన్యపు హక్కు చట్టాన్ని రద్దు చేయాలని, న్యాయం కొరకు కోర్టులను ఆశ్రయించే అవకాశం కూడా లేకుండా ఏర్పాటు చేయటం అన్యాయమని కోరుతూ న్యాయవాదులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తాటిపాక సెంటర్లో న్యాయవాదులు భూ యాజమాన్య చట్టాన్ని రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసి చట్టాన్ని రద్దు చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. ప్రజలకు కరపత్రాలు పంచి చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి యావన్మంది ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. మండల కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని భూ యాజమాన్యం రద్దు చేయాలని ప్రజ లకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట సుధాకర్ ఇండియన్ అసోసియేషన్ లాయర్స్ ఐఏఎల్ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్ర ప్రసాద్, న్యాయవాదులు జాలం భాస్కరరావు, ఆచంట శ్రీనివాస్ తాళ్ళ. నాగరాజు దొంగ రామ్మో హన్, మేడిది శ్రీనివాస్, నీతిపూడి సత్యనారా యణ, మామిడిశెట్టి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

మూడు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చండి

వంగా గీతా విశ్వనాథ్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లాలో ముఖ్యమైన మూడు రాష్ట్ర రహదారులు కాకినాడ టు అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం వయా కోటిపల్లి మీదుగా,, రెండోది కాకినాడ టు జొన్నాడ వయా రామచంద్ర పురం మీదుగా, మూడోది కాకినాడ టు తూర్పుగోదావరి జిల్లా వయా సామర్లకోట కెనాల్ రోడ్డు. ఈ మూడు రాష్ట్ర రహదారులు అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రాలైన పంచారామక్షేత్రం, అష్టదశశక్తిపీఠం, గయాక్షేత్రం, దత్తక్షేత్రములను కలుపుతూ వర్తక వాణిజ్యపరంగా మూడు జిల్లాలను కలుపుతూ ప్రధాన మైన ఈ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని గతంలో కేంద్ర రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గట్కారికి ప్రతిపాదనలు సమర్పించినట్టు వంగా గీత తెలిపారు. ఈ ప్రతిపాదనలపై మంత్రి స్పందించి కేంద్ర, రాష్ట్ర రహదారుల శాఖ సంబంధిత అధికారులకు ప్రతిపాదనలనకు సంబంధించి రిపోర్టు తయారు చేయవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు.

యువగళం నవ శకానికి నాంది

విశాలాంధ్ర - కాకినాడ : యువగళం నవశకానికి నాంది అని, విజయనగరం జిల్లా పోలిపల్లిలో విజయోత్సవానికి విచ్చేసిన లక్షలాది మంది ప్రజలకు కృతజ్ఞతాభివందనలు తెలిపారు. జనసేన పవన్ కళ్యాణ్ నిజాయితీ విజనరీ నాయకుడు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కలయిక రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని, యువ నాయకుడు నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో నేర్చుకున్న అనుభవం రాష్ట్ర ప్రజలు అందరికీ చాలా ఉపయోగపడుతుందని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీలకు ప్రజలు మద్దతు ఇచ్చి వచ్చే ఎన్ని కల్లో చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపేంద్ర, వెంకట్, లక్ష్మి భాస్కర్ చౌదరి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో సంఘ నాయకుల ఆందోళన

విశాలాంధ్ర - ముమ్మిడివరం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలంలోని ఆటో డ్రైవర్లు, సంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. ఇటీవల విజయనగరంలో తెలుగుదేశం పార్టీ బహిరంగ సభలో వెల్లడించిన మహాలక్ష్మి పథకాన్ని నిలిపివేయాలని ఈ పథకం ద్వారా ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని, పక్క రాష్ట్రాల్లో ఈ పథకం ద్వారా డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు.

సమయం పాటించని సిబ్బంది

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - జగ్గంపేట : నియోజక వర్గ కేంద్రం జగ్గంపేటలో ఉన్న పశువుల ఆసుపత్రి సిబ్బంది సమయం పాటించక పోవడంతో పశువులకు వైద్యం అందడం లేదు. ఉదయం 9 గంటలకు రావాల్సిన సిబ్బంది 9.30 గంటలు దాటినా రాకపోవడంతో ఉదయాన్నే ఆసుపత్రికి వచ్చిన వారు వెనుతిరిగారు. తమ జంతువులను ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యులు ఎవరూ రాకపోవడంతో వెనుతిరుగుతున్నామని వారు పేర్కొన్నారు. ప్రతి రోజు 9.30 గంటల తర్వాతే వైద్యులు వస్తున్నారని చెబుతున్నారు.

ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు

విశాలాంధ్ర- తాళ్ళపూడి : శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో తాడేపల్లి గూడెం బుద్దాల కన్వెన్షన్ హాల్లో ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సుమారుగా ఐదు రాష్ట్రాల నుండి 1200 మంది కవులు వరకు పాల్గొన్న ఈ కార్యక్రమం లో విజయనగరం జిల్లా, లక్కవరపుకోట గ్రామానికి చెందిన ప్రముఖులు, పెద్దేవం హై స్కూల్ లో ఉపాధ్యాయునిగాగా పనిచేస్తున్న జామి సత్యనారాయణ తెలుగు ఉపాధ్యాయులు గానే కాక, కళా రంగం, సాహిత్య రంగాలలో విశేష ప్రతిభను కనబరుస్తున్న సందర్భంలో జామి శ్రీశ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ద్వారా ఘన సన్మానం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కళాకారులు, కవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు. ప్రపంచ తెలుగు కళా సాహిత్య వేదిక నందు వీరు నటించిన శ్రీకృష్ణదేవరాయల ఏకపాత్ర అభినయం అందరినీ అలరించింది. కవి సమ్మేళనంలో దీనజనుల బాంధవుడు శ్రీరంగం శ్రీనివాసుడు అనే వచన కవితను చదివి, శభాష్ జామి అనిపించుకున్నారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి



విశాలాంధ్ర - ఏలేశ్వరం : విద్యార్థులు చిన్నతనం నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి అని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. మండలంలోని లింగంపర్తి గ్రామంలో విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్యాబ్లను ఎంపిపి గొల్లపల్లి చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీరుకొండ రామకుమారి, వైస్ ఎంపీపీ చిక్కాల రాజేశ్వరి, పిఎసిఎస్ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు, సర్పంచ్ వై రాజాచౌదరి, వైకాపా మండల కన్వీనర్ అడపా పార్థసారథి, ఎంఈఓ బి అబ్బాయి, కే వరలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

నవశకానికి నాంది పలికిన సీఎం జగన్

విశాలాంధ్ర - అనపర్తి : రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తూ నవశకానికి నాంది పలికిన ప్రజానేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు) అన్నారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో రాంబాబు ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదినోత్సవ వేడుక పురస్కరించుకుని కేక్ కట్ చేసి పార్టీ నేతలు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. సీఎం జన్మదినం సందర్భంగా ఏజీపీ వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు, రంగంపేట మండల ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, పార్టీ నేతలు సత్తి వెంకటరెడ్డి, పోతుల ప్రసాద్ రెడ్డి, చిర్ల వీర్రాఘవరెడ్డి, బొట్టు ముత్యాలరావు, సర్పంచ్ వారా కుమారి, పాదూరి డేవిడ్ రాజు, వర్తక సంఘం అధ్యక్షులు సత్తి వెంకట రామారెడ్డి, కొండేటి భీమేష్, కోనాల సత్యనారాయణ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కార దిశగా పోరాడుతా

విశాలాంధ్ర - సీతానగరం: ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా పోరాడుతానని రాజానగరం నియోజక వర్గ జనసేన నాయకుడు తోట నవీన్ అన్నారు. మండలంలోని వంగలపూడి గ్రామంలో గురువారం రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల బలరామకృష్ణ అధ్వర్యంలో బత్తుల అల్లుడు తోట నవీన్ మహా పాదయాత్ర నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటూ తాత, అవ్వా, అన్నా, అమ్మ, అక్కా అంటూ పాదయాత్ర చేశారు. ఈ సంధర్బంగా తోట నవీన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-పెరవలి : మండలంలోని కానూరు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కానూరు, ఉసులుమర్రు, కానూరు అగ్రహారం విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న ట్యాబ్లను గురువారం ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దేలా, డిజిటల్ విధానంలో పాఠ్యంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా మెరుగైన చదువులు దిశగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలోకి అడుగుపెట్టిన పిమ్మట ప్రతి విద్యార్థికి ఇకపై ప్రతి ఏటా బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత ట్యాబ్ లు పంపిణీ చేస్తూ ఆఫ్ లైన్లో కూడా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. నియోజక వర్గంలో మొత్తం 1824 ట్యాబ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, రాష్ట్ర డైరెక్టర్, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

బీమోలు పట్టాదారులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - గోపాలపురం : బీమోలు పట్టాదారుల భూములపై సమగ్రమైన సిఐడి దర్యాప్తు వేయించి పట్టాదారులకు న్యాయం చేయాలని ఏఎంసీ డైరెక్టర్ సాలు వేణు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కడవటి బుజ్జిబాబు డిమాండ్ చేశారు. మండలంలోని బీమోలు గ్రామంలో పట్టాదారులు చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సాలు వేణు, కొడవటి బుజ్జిబాబు మాట్లాడుతూ సుమారు 56 ఏళ్ల క్రితం పట్టాదారులకు ప్రభుత్వమే పట్టాలిచ్చి సాగు చేసుకున్న సంగతి నిజమేనన్నారు. వేల కోట్ల విలువచేసే ఆ భూములపై భూ బకాసురుల కన్ను పడి కృత్రిమ కౌలుదారులను సృష్టించి ఆ భూములపై అటు కౌలుదారులకు కాకుండా ఇటు పట్టాదారులకు చెందకుండా ఆ భూములపై హక్కులు సాధించాలని చూస్తున్న వారిపై సిఐడి దర్యాప్తు వేసి పట్టాదారులకు న్యాయం చేయాలని కోరారు.

యువతకు భవిత కల్పనే లక్ష్యం

-నన్నయ వర్సిటీలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - రాజానగరం : నియోజకవర్గంలోని యువతకు భవిత కల్పించడమే తమ లక్ష్యమని వైసీపీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆదికవి నన్నయ్య వర్సిటీ వేదికగా ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగ రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన ప్రాంగణ ఎంపికలకు భారీ స్థాయిలో యువత హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జక్కంపూడి మాట్లాడుతూ యువత ప్రగతి బాటలో నడవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని వినూత్నమైన ఆలోచనతో సోదరుడు జక్కంపూడి గణేష్ నేతృత్వంలో మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. జాబ్ మేళాలో 40 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు వచ్చారని, సాధ్యమైనంత ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి యువతకు భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, నాయకులు ప్రగడ చక్రి, ఉండమట్ల రాజాబాబు, వర్సిటీ అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-దేవరపల్లి: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఐ దేవరపల్లి హైస్కూల్ విద్యార్థులకు గురువారం ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యకు ట్యాబులు ఎంతో దోహదపడతాయని ప్రతి విద్యార్థి ట్యాబులు సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం విద్య కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించటమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవమని ఎమ్మెల్యే తలారి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకె దుర్గారావు, ఎంఈఓ తిరుమల దాసు, హెచ్ ఎం బి. శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు యు. శంకరుడు. మాధవరపు లక్ష్మీనారాయణ. ఓరుగంటి నాగరాజు, వివి రామారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం కృషి

విశాలాంధ్ర-దేవరపల్లి: ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. దేవరపల్లిలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేసి ఎన్నికల్లో విజయం సాధించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధనరావు, దేవరపల్లి ఎంపీపీ దుర్గారావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండల కేంద్రం, ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డ్‌ల పంపిణీ గురువారం ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ తనకు ఆనందాన్నిచ్చిందన్నారు. పిహెచ్సి వైద్యాధికారి ఆర్ఎస్ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ వై. ఎస్. ఆర్ ఆరోగ్యశ్రీ క్రింద 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో దోనేపూడి సుధాకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు కేడివిఎల్ కుమారి, జీన్నూరి శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఎస్.సుదీప్తి, యు. ముత్యాలు నాగ్, సచివాలయ సిబ్బంది , గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు అందుబాటులో వైద్య సేవలు

విశాలాంధ్ర -కొవ్వూరు : ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు సేవలు అందించవచ్చని అక్షయ పాత్ర ఫౌండేషన్ చైర్మన్, 15వ వార్డు కౌన్సిలర్, శ్రీ రామా సొసైటీ చైర్మన్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని యానాది కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాల ఆవరణలో ఉచిత దంత కంటి వైద్య శిబిరాలను గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా పేదలకు సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ అనుబంధ సంస్థ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. దంత వైద్యులు సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కంటికి ఆపరేషన్ అవసరమైన వారికి వేమగిరి హాస్పిటల్‌లో నిర్వహిస్తామన్నారు. కళ్ళజోళ్ళు అవసరమైన వారికి ఉచి తంగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి హైస్కూల్లో గురువారం జరిగిన ప్రభుత్వ పాఠశాలలో బై జ్యూస్ ప్రీలోడెడ్ కంటెంట్ ప్రోగ్రాం ద్వారా చదువు కునే 8వ తరగతి విద్యార్థులకు వరుసగా రెండో ఏడాది రాష్ట్ర ప్రభుత్వం పేదింటి పిల్లలకు ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జొన్నాడ దుర్గ చిన్ని, వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, జడ్పిటిసి గెద్దం సంపద రావు, ఎంఈఓ 1కే కిరణ్ బాబు, ఎంఈఓ 2 సత్తి కృష్ణ, హెచ్ఎంఎల్ రాణి, పిఎంసి చైర్మన్ డి. రమా వెంకటరమణ, సిబ్బంది, వైయస్సార్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యావేత్త రవణం జయంతి

విశాలాంధ్ర - అమలాపురం : సర్ సివి రామన్ విద్యా సంస్థలు వ్యవస్థాపకులు విద్యావేత్త రవణం రాంబాబు జయంతి వేడుకలు సర్ సివి రామన్ స్కూల్‌లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. రాంబాబు విద్యా ఆశయాలను స్కూల్ డైరెక్టర్ వేణుగోపాలరావు, స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కే పెద్దిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో సోదరులు రాంబాబు గొప్పతనం, ఆయన మంచితనం గుర్తు చేసుకున్నారు. విద్యా వ్యాప్తికి రవనం చేసిన కృషిని అందరూ కొనియాడారు. ఎందరో పేద విద్యార్థులకు రాంబాబు ఫీజులు రాయితీ ఇచ్చి ప్రోత్సహించారని కొనియాడారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర - కరప : కరప స్థానిక చిరంజీవి కళ్యాణ మండపం నందు గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి లోహిదాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపి పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు, జడ్పిటిసి వై సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చింత ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ టు పార్టీనీడి భీమన్న పాల్గొని జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా జరిపారు. సర్పంచుల సమైఖ్య అధ్యక్షులు రొక్కాల గనిరాజు, మారెళ్ళ వెంకటరమణ, వజ్రపు కామేశ్వరరావు, నక్క సత్తిబాబు, చింత బుజ్జి, గ్రామ సర్పంచులు ఎంపిటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయటం అభినందనీయమని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కే.శాస్త్రి కొనియాడారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యా సంస్థలోని ప్రయత్నం క్లబ్ సౌజన్యంతో పట్టణంలోని కోడె వెంకట్రావు మున్సిపల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మాగంటి అన్నపూర్ణమ్మ ఉన్నత పాఠశాల, పెంటపాడులోని జెడ్పీ ఉన్నత పాఠశాల, పోస్ట్ బేసిక్, ఎస్టీవిఎన్ పాఠశాల, కె.పెంటపాడులోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిట్ డీన్‌లు శాస్త్రి, డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీబి వీరేష్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహించటం గొప్ప విషయమని, భవిష్యత్తులోనూ ఇదే పంథాతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్పు మొదలైంది

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర బంగారు భవిష్యత్తును కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలిపల్లి లో నిర్వహించిన నవ శకం బహిరంగ సభ జనసునామీని గుర్తు చేసిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేట లోని టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం నలుమూలల నుంచి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో సభా ప్రాంగణం అశేష జన వాహినితో కిక్కిరిసిపోయిందని చెప్పారు. సైకో జగన్ పతనానికి ఇది ఆరంభ సభ మాత్రమేనని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అన్ని విషయాలపై చర్చించి, ఉమ్మడి ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పతనమే లక్ష్యంగా ఇరు పార్టీలు ఉమ్మడి నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దాసరి ఆంజనేయులు, చోడే వెంకటరత్నం, పెద్దిబోయిన శివప్రసాద్, వందనాల శ్రీనివాసరావు, మారం హనుమంతరావు, జాలా బాలాజీ, రెడ్డి నాగరాజు, మోత్కూరి నాగేశ్వరరావు, పైడి వెంకట్రావు, బౌరోతు బాలాజీ,మల్లేపు రాము, వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసీల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

విశాలాంధ్ర - వేలేరుపాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఇష్టానుసారమైన నిర్ణయాలతో ఆదివాసి జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకి మధు, కుంజా శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలేరుపాడు ఏ.ఎస్.పి కార్యాలయం ఆవరణలో గురువారం ఆ సంఘం జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వాలు మైదాన ప్రాంతంలో అభివృద్ధి చెందిన కులాలను ఎస్టి జాబితాలో కలిపి ఆదివాసీలకు దక్కాల్సిన హక్కులు ఆయా కులాలకు దోచిపెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియను నిలిపివేయాలన్నారు. ఏపీ భూహక్కు చట్టంతో ఆదివాసీ భూములకు ప్రమాదం ఉందన్నారు. ఆదివాసీ భూములు అన్యాక్రాంతము అయ్యే విదంగా కొత్తగా ప్రవేశపెట్టిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం ఉందన్నారు.చట్టం పూర్తిగా 1/70 చట్టానికి విరుద్ధంగా ఉందని, ఆ చట్టానికి ఏజెన్సీ ఏరియాలో మినాయింపు ఇవ్వాలన్నారు. కొత్త భూ చట్టంతో ఆదివాసీలకు అన్యాయం జరిగినా కోర్టుకు వెళ్లే అధికారం లేదని ప్రత్యేక అధికారి దగ్గరనే అప్పీల్ చేసుకునే పరిస్థితి ఉందన్నారు. ఆయా చట్టాలతో రాజకీయ, ధన బలంతో గిరిజనులకు నష్టం చేసే అవకాశం ఉందన్నారు. ఆ చట్టాన్ని పూర్తిగా ఆదివాసీ చట్టాలకు లోబడి రూపొందించాలని, ప్రభుత్వం ఆదివాసీ చట్టాలను నీరు గారిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం కృష్ణరాజు, ఉపాధ్యక్షులు సోడె సీతారామయ్య, రాష్ట్ర నాయకులు తెల్లం లక్ష్మణ్, కూరం సంజీవరావు, ఉకే ముత్యాలరావు, కరటం గౌరీశంకర్, సరియం ప్రసాద్, రవ్వ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు న్యాయవాదుల నిరాహారదీక్షలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారంతో 3 రోజుకు చేరుకున్నాయి.శుక్రవారం దీక్షలో న్యాయవాదులు జి.ఎస్.ఆర్.మూర్తి, కొల్లూరి సతీష్, కట్టా రాజీవ్ కుమారి, గుమ్మళ్ల మణికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని నినాదాలు చేశారు.ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ సభ్యులు న్యాయ వాదుల దీక్షలు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాస రావు, ఉపాధ్యక్షుడు తల్లాడి అశోక్ కుమార్, కార్యదర్శి ఎ.వి.వి.భువనేశ్వరి, న్యాయవాదులు మానికల సూరిబాబు పి.ఎస్. ఆర్.కే.లక్ష్మణరావు, పి.వి.కృష్ణా రెడ్డి, ముళ్ళపూడి శ్రీనివాస్, గన్నమని శేఖర్, నూజివీడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మండల స్థాయి "చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్"స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ పోటీలలో ప్రైవేటు పాఠశాలల విభాగంలో స్థానిక విద్యావికాస్ విద్యార్థులు ప్రథమ స్థానంలోనూ,ప్రతిభ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలోనూ, బడ్స్, బ్లాజమ్స్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచినట్లు జన విజ్ఞాన వేదిక నాయకులు ఎల్.వి. బి.రాజు, యం.వి.శ్యాంబాబు, టి.జేమ్స్ బాబు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో స్థానిక ప్రభుత్వ గురుకుల పాఠ శాల విద్యార్థినిలు జంగారెడ్డిగూడెం ప్రథమ స్థానంలోనూ, జి.పంగిడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానంలోను, ,తిరుమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు.విజేతలకు జనవిజ్ఞాన వేదిక నాయకులు బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేశారు.

సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కాళ్ళ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ టీటీడీ చైర్మన్ గోకరాజు రామరాజు, ఏపీ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు (వాసు) ఆధ్వర్యంలో పెద్ద అమీరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన నాయకుడు జనం మెచ్చిన నాయకుడు జగన్ ఇలాంటి పుట్టినరోజులు అనేకం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. సర్పంచ్ దొక్కు సోమేశ్వరరావు ఆర్థిక సహాయంతో పేదలకు దుప్పట్లను, పండ్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేష్న రాంబాబు, గ్రామ అధ్యక్షులు వేగేస్నా జయ రామకృష్ణంరాజు,అంబటి రమేష్, హరి వర్మ, బుంగ ఆదాం, బిరుదు గద్ద రమేష్ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-వీరవాసరం: రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి ఏకంగా రూ. 25 లక్షలకు పెంచారని తెలిపారు. సామాన్య, పేద కుటుంబాల్లో ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే ఆరోగ్యశ్రీ పథకం మీకు కొండంత అండగా ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల విలువైన ఉచిత వైద్యం ప్రజలకు అందుతుండగా, ఈ సౌకర్యాన్ని రూ. 25 లక్షల వరకు పెంచుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. ఈ పథకంలో పేదవారు 104, 108, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, వాలంటీర్ల సేవలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, మండల కన్వీనర్ కడలి ధర్మారావు, సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు ముసలయ్య, పట్టణ అధ్యక్షుడు నూకల కనకారావు, సర్పంచ్ చికిలే మంగతాయారు, ప్రభుత్వ వైద్యులు పి.సూర్యనారాయణరాజు, గూడూరి ఓంకార్, మద్దాల బాబులు, తదితర నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిలకమర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-వీరవాసరం: చిలకమర్తి సాహిత్యరంగంలో చేసిన కృషిని, స్వాతంత్ర్య సాధనలో చూపిన చొరవను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరగబోయే రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల సన్నాహక కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంఆర్కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరవాసరం కళాపరిషత్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్ అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ మాట్లాడుతూ చిలకమర్తి మన జిల్లా వాసులు కావడం అదృష్టమన్నారు. చిలకమర్తి లక్ష్మీ నరసింహం వంశస్థులు తెలుగు పండితులు చిలకమర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి ముఖ్య వక్తగా విచ్చేసి తెలుగు భాష విశిష్టతను, చిలకమర్తి వారి గొప్పతనాన్ని, ప్రాచీన కవులు తెలుగుభాష అభివృద్ధికి చేసిన కృషిని విద్యార్థులకు, సభికులకు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా చిలకమర్తి సుబ్రహ్మణ్య శాస్త్రిని ఎంఆర్కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పంపన సాయిబాబు, ఆనందరావు, సంస్కృత ఉపాధ్యాయుడు డాక్టర్ చిలుకూరి ఫణికుమార్, సుబ్రహ్మణ్యం, భానుకుమారి, అద్దాల కృష్ణ, నరసింహారావు, లక్ష్మీ పార్వతి, శనివారపు ప్రసాద్, రవికుమార్, కనకలక్ష్మి, శివకుమార్, అప్పారావు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి గా రాష్ట్రానికి సుభిక్ష పాలన అందిస్తారని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు అన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక గంగానమ్మ గుడి వద్ద ఉన్న వైయస్సార్ కాంశ్య విగ్రహానికి ఎంపీ కోటగిరి శ్రీధర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఆ తరువాత స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు.విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించి వారితో సెల్ఫీలు తీసుకున్నారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి ఆధ్వర్యంలో మద్ది దేవస్థానం వరకూ జరిగిన పాదయాత్రలో ఎంపీ శ్రీధర్ పాల్గొన్నారు.స్థానిక బోసు బొమ్మ సెంటర్ లోని మసీదు వద్ద బిలాల్ మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ జిలానీ ఆధ్వర్యంలో ఎంపీ శ్రీధర్ బాబు ప్రార్థనలు చేశారు.మద్ది దేవస్థానం వద్ద వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య కేక్ కట్ చేశారు.వైసీపీ నాయకుడు బి.వి.ఆర్.చౌదరి ఆర్థిక సహకారంతో పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బిస్కెట్లు,చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ,వైసీపీ నాయకులు మండవల్లి విజయ సారథి,బి.వి.ఆర్.చౌదరి,మేడ వరపు విద్యాసాగర్ , మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవీ రత్నం,కౌన్సిలర్ లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లాయర్ల ఆందోళన

విశాలాంధ్ర - భీమడోలు : ఎ.పి. భూహక్కు యాజమాన్య చట్టం రద్దు కోరుతూ భీమడోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారంతో మూడవ రోజుకు చేరాయి. కార్యక్రమంలో భాగంగా మహిళా న్యాయవాదులు కె.గీతాంజలి, ఎల్. సుధారాణి, టి .రాణి దీక్షలను చేపట్టారు. న్యాయవాదులు గంగరాజు, రాజారావు, గోపాలకృష్ణ ప్రసంగించారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర - కాళ్ళ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్లలో జనవిజ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్టు అందులో ప్రభుత్వ పాఠశాల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలవపూడి విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాల నుండి అభ్యాస్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినట్లు మండల కన్వీనర్ బి.ఆర్.ఎం.కె. స్వామి తెలియజేశారు. మండలం నుండి ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల నుండి, మూడు ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్ళ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ శాస్త్రి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణంరాజు, యూటీఎఫ్ మండల అధ్యక్షులు బి.ఆర్.ఎం.కె. స్వామి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, విష్ణు ప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అవినీతిమయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్రమంతా అవినీతిమయమైందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పారేపల్లి సరేష్ పేర్కొన్నారు. మండలంలో వేదాంతపురం గ్రామంలో బాబు షూరిటీ,భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రమంతా అవినీతిమయమైందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు అప్పన వెంకటేశ్వరరావు, బూత్ కమిటీ కన్వీనర్ నేదునూరు సుబ్బారాయుడు, షేక్ సుభాని, తెలుగు యువత తడికల నాని తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సీతానగరం కస్తూర్బా గాంధీ సెంటర్లో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు డాక్టర్ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు మండల వైసీపీ నాయకులు ఘనంగా చేశారు. దీనిలో భాగంగానే నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశ చరిత్రలో సీఎంగా ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా శ్రీనివాస్, సర్పంచ్ ముత్యాలు, ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, చలమల సుబిరాజు, వలవల వెంకటరాజు, మట్ట కాపు, కొల్లి శ్రీను మొదలగు వైసిపి, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గోపాలపురంలో : లక్షలాది మంది మనసులు గెలిచిన జన హృదయ విజేత, జననేత , సీఎం జగన్ రెడ్డి 51వ జన్మదినోత్సవం గురువారం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సంయుక్తంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు స్వీట్లు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ రాష్ట్రంలో 700 కోట్లతో అభివృద్ధి పనులను 300 కోట్లతో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులతో పాటు విద్యారంగంలో కార్పొరేట్ స్థాయిని మించి విద్యార్థులకు విద్య ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పోతిరెడ్డి నాగరాజు, ఏఎంసీ చైర్మన్ గన్నమని. జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో : కొవ్వూరు పట్టణం మరియు మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. హోం మంత్రి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. మెయిన్ రోడ్ మరియు మెరకవీధిలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమారదేవంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దేవ గుప్తాపు లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు రుత్తల భాస్కరరావు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలో అంగన్వాడీల భిక్షాటన

విశాలాంధ్ర-కొవ్వూరు : అంగన్వాడి వర్కర్లు, ఆయాలు గత పది రోజులుగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం అంగన్వాడీలు పట్టణంలో భిక్షాటన చేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్యామ్ రవి ప్రకాష్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి గతంలో పాదయాత్ర నిర్వహించినప్పుడు అంగన్వాడిలకు జీతాలు పెంచుతా మని, దీంతోపాటు అనేక ప్రయోజనాలు కలిపిస్తామని హామీలుఇచ్చిన మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు, అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు మాణిక్యాంబ, వివిధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ జొన్నకూటికి సేవా పురస్కారం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : న్యూ హోప్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో ప్రసిద్ధిగాంచిన పలువురిని జీవిత సాఫల్య పురస్కారం తో సత్కరించడం జరిగింది. విశాఖ పట్నం లోని రాకడెల్ హోటల్ వేదికగా న్యూ హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎం ఎస్ మల్లీశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలు సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత,సామాజిక సేవా కార్యకర్త డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ సేవా పురస్కారం అందుకున్నారు. న్యూ హోప్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఒక వృద్ధాశ్రమం కూడా నడుపుతున్నట్లు మల్లీశ్వరి తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా, కుల మత ప్రాంత ప్రమేయం లేకుండా తమ న్యూ హోప్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - చాగల్లు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చాగల్లులో వైద్యాధికారి డాక్టర్ ఇ. తనూజ ఆధ్వర్యంలో జాతీయ కుష్టువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది అవగాహన నిమిత్తం గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా క్షయ, లెప్రసీ నియంత్రణ అధికారి డాక్టర్ వసుంధర, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ డి . సంధ్య పాల్గొని కుష్టు వ్యాధిపై సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వచ్చిన కుష్టు రోగులకు రొట్టెలు, పండ్లు జొన్నకూటి మహాలక్ష్మి అందచేశారు. చాగల్లు పి హెచ్ సి. సి హెచ్ ఓ జె. జి. సుధీర్ వస్త్రాలను వితరణ చేసారు. ఈ సందర్భంగా 20 మందికి దుస్తులు పంపిణీ చేసిన సుధీర్‌ను డాక్టర్ వసుంధర, డాక్టర్ జి.సంధ్య పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం ఓ ఎస్ మోషే, జే. వీర్రాజు, జమీల, ప్రభావతి, కే . నాగేశ్వరరావు, కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

సీఎం పుట్టినరోజువేడుక

విశాలాంధ్ర - తాళ్ళపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు తాళ్ళపూడి మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పుట్టినరోజును సచివాలయాల దినోత్సవంగా నిర్వహించారు. స్థానిక తాళ్ళపూడి2 సచివాలయం నందు ఉద్యోగుల సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గణేష్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ తేజ ఏఎస్ఎం సంపతవలి తదితర సచివాలయ సిబ్బంది, వెలుగు సిసిలు మంగతాయారు, కల్పవల్లి తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాల అమలు చేయండి

విశాలాంధ్ర - రాజానగరం : తమ న్యాయమైన సమస్య లను పరిష్కరించడంతో పాటు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయండి సార్ అని మండల కేంద్రమైన రాజానగరంలో అంగన్వాడీ వర్కర్లు నిరసన బాట పట్టారు.తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయడం తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని కల్పించాలని కోరారు. స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద గురువారం శాంతియుతంగా ధర్నా నిర్వహించారు.దీనిలో భాగంగా రహదారిపై మానవ హారం నిర్మించి తమ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా టీమ్ లీడర్,కార్యదర్శులు ఎం.మర్తమ్మ, జె.చిన్ని, ఏ.సత్యనారాయణమ్మ ,ఉండమట్ల వైశాలి, పి.సుబ్బ లక్ష్మి,గంగా తదితరులు మాట్లాడుతూ చంటి పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు అనేక సేవలు అందిస్తున్న తమపై ప్రభుత్వ సితకన్ను వేసిందనీ ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణ కంటే ఏపీలో వేయి రూపాయిలు ఎక్కువ ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలని మండిపడ్డారు.కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తమ పోరు మరింత ఉద్రితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు దువ్వ విజయ,భవాని, త్రివేణి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో అంగన్వాడీల మానవహారం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి గత పది రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు గురువారం స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం నుండి ర్యాలీగా బాలాజీ చౌక్ సెంటర్‌కు చేరుకుని మానవహారం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు చెక్కల రాజ్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి కొసిరెడ్డి గణేష్, ఆప్ నేత ఎండి అధికార్, యూటీఎఫ్ ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెక్టర్ అధ్యక్షురాలు కాకరపల్లి సునీత, ఎస్ అమలావతి, పి గంగాభవాని, కే బంగారుపాప, పి. నూకరత్నం, బి. కృపావతి, జె. రాణి, సిహెచ్ వెంకటలక్ష్మి మండలంలోని 59 సెంటర్ల అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ ఉన్నారు.

సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కాకినాడ : గొల్లప్రోలు పట్టణంలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. గురువారం నిర్వహించిన శిబిరానికి ప్రజలు హాజరైన ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య నిపుణులు మాట్లాడుతూ ప్రతిరోజూ ఆహార నియమాలను పాటించడం ద్వారా అనేక అనారోగ్యాల బారిన పడకుండా ఉండొచ్చన్నారు. జీవనశైలిలో వ్యాయామాన్ని భాగం చేసుకుంటే దేహం బలపడడంతో పాటు రోజంతా ఉత్సాహంగా గడపొచ్చని పేర్కొన్నారు. ప్రాణాయామం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని వివరించారు. వాటితో పాటు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బి. స్వాతి, దరియ, దుర్గా దేవి, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయిలో జగన్ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - చాట్రాయి : దేశ చరిత్రలో నిరుపేదల కోసం నిజమైన సంక్షేమ పథకాలను నిరంతరం నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చాట్రాయి మండల పరిషత్ అధ్యక్షురాలు లంక నిర్మల కొనియాడారు. గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో వైసీపీ నాయకులు దామ్మెర ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలను అమలు చేయలేదన్నారు ప్రజలంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి చాట్రాయి మండల అధ్యక్షులు మీదే బాలకృష్ణ సంకు సత్యనారాయణ వనమా వాసు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో సీఎం బర్త్ డే వేడుకలు

విశాలాంధ్ర - పాలకొల్లు : సీఎం జగన్ పరిపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. గురువారం ఏపీ సీఎం వై.యస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పాలకొల్లు వైసిపి కార్యాలయం వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. పాలకొల్లు నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇంచార్జ్ గుడాల గోపి ఆధ్వర్యంలో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలలో భాగంగా పాలకొల్లు వైఎస్ఆర్సిపి కార్యాలయ ప్రాంగణంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేసారు. సీఎం జగన్ అభిమానులు, గుడాల గోపి అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. అనంతరం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పాలకొల్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తన సొంత నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ ను, గోపి ప్రారంభించారు. స్థానిక హైస్కూల్ లో విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణి చేశారు. టిటిడి పాలకమండలి సభ్యుడు మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

యువగళం విజయవంతం

విశాలాంధ్ర -భీమవరం: నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర, మహాసభ విజయవంతమయ్యా యని టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి హర్షం వ్యక్తం చేశారు. పట్టణ టిడిపి కార్యాల యంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ అవినీతి దుర్మార్గపు అరాచక పాలనకు వ్యతిరేకంగా లోకేష్ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలలో మమేకమవుతూ 226 రోజులలో 3132 కిలోమీటర్ల లోకేష్ పాదయాత్ర ముగింపు మహాసభ నవశకం ఎన్నికల శంఖారావం విజయనగరం జిల్లా తగరపువలస పోలిపల్లి గ్రామం వద్ద 5 లక్షల మంది అశేష ప్రజావాణి టిడిపి జనసేన నాయకుల సమక్షంలో విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ యువగళం నవశకం మహాసభ ఒకే వేదికపై టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాలకృష్ణలను చూసి వైసీపీలో ఓటమి భయం మొదలైందని విమర్శించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ తెదేపా జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ద్వారా ప్రజలలోకి వెళ్లి రానున్న ఎన్నికలలో తెదేపా జనసేన అభ్యర్థుల విజయానికి కృషి చేయనున్నామని తెలిపారు. సమావేశంలో భీమవరం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, టిడిపి నాయకులు పాల శ్రీరామదాసు భూపతిరాజు బుజ్జిరాజు, బొక్క సూర్యనారాయణ, నల్లం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ వర్కర్లకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-మొగల్తూరు: మండల కేంద్రమైన మొగల్తూరు లో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష పదో రోజుకి చేరుకుంది. గురువారం నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు దీక్ష శిబిరంలో పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ మా అక్క, చెల్లెల్లు అని పలికే జగన్ కు పది రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు వారి సమస్యలపై పోరాడుతుంటే కనపడటం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా అందరూ కలిసి సమస్యలపై పోరాడుతుంటే అంగన్వాడీ కేంద్రాలు వైసిపి కార్యకర్తలతో, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో తాళాలు బద్దలుకొట్టించడం కక్ష పూరిత చర్య అని అన్నారు. అంగన్వాడీ వర్కర్సకు, ఆయాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.